క్లుప్తంగా

కెనరా బ్యాంక్ వజ్రోత్సవాలు



మాట్లాడుతున్న కెనరా బ్యాంక్ ఏజీఎం లారెన్స్

చిలమత్తూరు: మండల కేంద్రంలో గల కెనరా బ్యాంక్ వజ్రోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏజీఎం లారెన్స్ హాజరై మాట్లాడారు. వ్యవసాయరంగ బ్యాంక్‌గా ఉన్న తమ బ్యాంక్ బ్రాంచ్ 50 ఏళ్లలో 27 వేల మంది ఖాతాదారులను సంపాదించుకున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు నిత్యం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బ్యాంక్ మేనేజరు షేక్ షాహీద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 28 మంది గైర్హాజరు

మడకశిర: నియోజకవర్గంలో బుధవారం జరిగిన ఇంటర్ పరీక్షకు 28 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. 7 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. 1,724 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1,696 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. 28 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని పేర్కొన్నారు.

పాఠశాలకు ఆర్‌ఓ ప్లాంట్ వితరణ



మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

గుడిబండ: మండల పరిధిలోని నాగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సామాజిక బాధ్యత కింద గుడిబండ శాఖ కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లయ్యమినరల్ వాటర్ ప్లాంట్‌ను, టేబుళ్లను వితరణగా అందజేశారు. రూ.90 వేల రుపాయల విలువ చేసే 250 లీటర్ల సామర్థ్యమున్న మినరల్ వాటర్ ప్లాంటును, గ్రంథాలయంలో విద్యార్థులు కూర్చొని చదవడానికి రూ.20 వేల రుపాయల విలువ చేసే టేబుళ్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డికి అందజేశారు.

సంఘాల బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న పీడీ నరసయ్య

అమరాపురం: మండలంలోని మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఆనిమేటర్లు, వీఓ లీడర్లతో సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు తాము తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పీడీ సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

రొద్దం: మండల పరిధిలోని తురకలాపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ రాష్ట్ర సెక్రటరీ, సీనియర్ న్యాయవాది నాగరాజు అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్స్, మెండర్లు, స్కేళ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా 25 లీటర్ల తాగు నీటి క్యాన్ అందించారు. న్యాయవాదులు శివశర్మ, సుబ్రహ్మణ్యంశాస్త్రి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

మడకశిరరూరల్: మండలంలోని నీలకంఠాపురం పంచాయతీలోని గ్రామాల్లో బుధవారం రైతు సాధికార సంస్థ కమ్యూనికేషన్ టీమ్ సభ్యులు మల్లేశ్వరి పర్యటించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేసిన పంటలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా పంటల సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ రమేష్, యూనిట్ ఇన్‌చార్జ్ రంగయ్యగౌడ్, రైతులు పాల్గొన్నారు.

రీవెరిఫికేషన్ పేరుతో ఇబ్బందులు



మడకశిరలో రీవెరిఫికేషన్ చేస్తున్న వైద్యుడు

మడకశిర: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో వికలాంగులకు కూడా కష్టాలు తప్పడం లేదు. పింఛన్లను తగ్గించడానికి వెరిఫికేషన్ పేరుతో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోంది. బుధవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంప్ జరిగింది. దాదాపు 32 మంది లబ్ధిదారులు హాజరయ్యారు. వారి వికలాంగత్వాన్ని మరోసారి డాక్టర్ కిరణ్‌కుమార్ పరిశీలించారు. రీవెరిఫికేషన్ పేరుతో తమను ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వానికి న్యాయం కాదని పలువురు వికలాంగులు వాపోయారు.

పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ధ్యేయం



గోరంట్ల: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, పార్టీ శ్రేణులు



హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక, పార్టీ శ్రేణులు



మడకశిర: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ శ్రేణులు

- కూటమి పాలన అట్టర్ ఫ్లాప్
- జగన్ మరోసారి సీఎం కావడం తథ్యం
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, సమన్వయకర్తలు దీపిక, ఈరలక్కప్ప
- అన్ని ప్రాంతాల్లో ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

గోరంట్ల: 'ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పార్టీ పనిచేస్తుంది' అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోరంట్ల పట్టణంలో పార్టీ శ్రేణులతో కలసి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గుమ్మయ్యగారిపల్లి సర్కిల్ వద్ద కు పార్టీ శ్రేణులతో కలసి వెళ్లి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులతో కలసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తర్వాత అక్కడి నుంచి పార్టీ శ్రేణులతో కలసి యువత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లారు. మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు జయరాం నాయక్, పట్టణ కన్వీనర్ మేదర శంకర తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దీపిక మాట్లాడుతూ ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అనేక ఉద్యమాలు చేసి ప్రజల మనసు గెలుచుకొని 2019లో ముఖ్యమంత్రి అయి ప్రజల కష్టాల్లో పాలు పంచుకున్నారని కొనియాడారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల మనసు గెలుచుకున్నారన్నారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి అన్యాయం చేస్తున్నారన్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్నీ తీసేశారని, కూటమి నాయకులు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయడం లేదన్నారు. ఇలాంటి దౌర్భాగ్యపు ప్రభుత్వంపై ప్రజలకు తొమ్మిది నెలల్లోనే విసుగు వచ్చిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత వేణురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు శివ, మహేష్‌గౌడ్, దిలీప్, చాంద్‌బాషా, నేతలు రామ్మూర్తి, రామ్మోహన్‌రెడ్డి, తిప్పేరుద్రయ్య, కవితారెడ్డి , ప్రణయ్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరులో.....

మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ ఎస్. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ 15 ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సర్పంచ్ శంకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మద్దిపి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, రామచంద్రారెడ్డి, నయిముల్లా, ఆదర్శ్, శంకర్‌రెడ్డి, రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి , రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడం కూడా ఖాయమన్నారు. వైఎస్ జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని తెలిపారు. బుధవారం పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఈరలక్కప్ప ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ 9 నెలల కూటమి పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్ వైపు చూస్తున్నారన్నారు. కూటమి పాలన ఇప్పటికే అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులను వేధించడమే కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా నాయకులు, కార్యకర్తలు భయపడొద్దని, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు మంచి రోజులు రావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, ఎంపీపీ కవిత, మండల కన్వీనర్ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ లాయర్ మూర్తి, వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం నాయకుడు అశ్వత్థనారాయణ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి శ్రీరాములు, కౌన్సిలర్ విక్రమ్, నాయకులు జయరాజ్, రవీంద్రరెడ్డి, అంజలి, గోపి, శ్రీరామరెడ్డి, రంగనాథ్, శేషాద్రి, హనుమంతరాయప్ప, సత్యనారాయణయాదవ్, లక్ష్మీనరసప్ప, విజయ రంగేగౌడ్, తిప్పేస్వామి, నరేష్‌రెడ్డి, నగేష్, రామచంద్రప్ప, బాలకృష్ణారెడ్డి, నరసింహ, లక్ష్మీనారాయణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

అమరాపురంలో...

అమరాపురం: స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో బుధవారం మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపీపీ ఈరన్న, వైస్.ఎంపీపీ క్రిష్ణమూర్తి, ఎంపీటీసీలు నారాయణ, హనుమంతరాయ, మాజీ కుంచిటి వక్కలిగ రాష్ట్ర డైరెక్టర్ వీరక్యాతరాయ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇబ్బందులు కొన్ని రోజులు మాత్రమే ఉంటాయని వాటిని ఎదుర్కొని పార్టీని బలోపేతం చేయాలని, రాబోవు రోజుల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కచ్చితంగా వస్తుందని నాయకులు తెలిపారు. అనంతరం మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. నాయకులు సదానందగౌడ, నాగభూషణ, అన్వర్, దేవరాజు, మంజునాథ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో..

గుడిబండ: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద బుధవారం మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.యంజారేగౌడు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, కరియన్న, పిసి గిరి పంచాయితీ ఉప సర్పంచ్ నాగలక్ష్మి, మండల సోషల్‌మీడియా కన్వీనర్ రామచంద్ర, నాయకులు రాయుడు, షామున్సీర్, రాజు, ఆనంద్, మల్లేష్, రంగప్ప, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

అగళిలో..

అగళి: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ సీకే నారాయణ, దినేష్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

రొద్దంలో...

రొద్దం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. రొద్దంలోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా పేద ప్రజల కోసమే వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు ఎన్ నారాయణరెడ్డి, బోయ నరసింహులు, లక్ష్మీనారాయణరెడ్డి, ఈశ్వర్, నరేంద్రరెడ్డి, జెట్టి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో..

లేపాక్షి: మండల కేంద్రమైన లేపాక్షి వైఎస్సార్ విగ్రహం వద్ద బుధవారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మండల కన్వీనర్ నిస్సార్ అహ్మద్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ పనిచేస్తోందన్నారు. అనంతరం పుట్టపర్తిలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, లీలావతి, మాజీ ఎంపీపీ హనోక్, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ ఆదినారాయణ, మంజునాథ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లన్న, చలపతి, నాయకులు ప్రభాకర్, రామాంజినప్ప, మానేపల్లి రామాంజి, మాధవరెడ్డి, నంజిరెడ్డి, తిప్పన్న, రవీంద్రరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లిలో..

సోమందేపల్లి: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సోమందేపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం పుట్టపర్తిలో నిర్వహించే యువత పోరుకు తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజేంద్ర, జెడ్పీటీసీ సభ్యుడు అశోక్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కాంబాలప్ప, సర్పంచులు అంజినాయక్, కిష్టప్ప, జీలాన్ ఖాన్, పరంధామ, సింగిల్ విండో ఛైర్మన్ ఆదినారాయణ రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, మంజు, జితేంద్ర, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని మెళవాయి గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు నారాయణరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా.



చిలమత్తూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం



అమరాపురం: పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు



అగళి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గుడిబండ: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



రొద్దం: పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకుల్చు



లేపాక్షి: కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సోమందేపల్లి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మడకశిర: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

'యువత పోరు'కు తరలిన నాయకులు



పరిగి నుంచి పుట్టపర్తికి బయలుదేరి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఈరలక్కప్పతో కలిసి యువత పోరులో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రొళ్ల: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పుట్టపర్తిలో బుధవారం చేపట్టిన 'యువత పోరు' ధర్నా కార్యక్రమానికి రొళ్ల మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, పార్టీ జిల్లా కార్యదర్శి లోకేష్, ఎంపీపీ భర్త విజయరంగేగౌడ, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంతోష్, వైఎస్ సర్పంచ్ రవికుమార్, నాయకులు సదాశివప్ప, ముదుపేగౌడు, శశికుమార్, డి.రవికుమార్, మంజునాథ్, హరి తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

పరిగి: మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పుట్టపర్తికి తరలివెళ్లి యువత పోరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ సర్కిల్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్‌లో వందలాదిగా పుట్టపర్తికి తరలివెళ్లారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



రొళ్ల: లక్ష్మీదేవి సమేత నృసింహుడు



పావగడ: అలంకరణలో లక్ష్మీ నరసింహస్వామి



రొళ్ల: ఉత్సవ విగ్రహాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న కమిటీ సభ్యులు

రొళ్ల/పావగడ: రొళ్ల మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామితో పాటు పావగడలో వెలసిన కణివె లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగానే అర్చకులు అంకురార్పణ పూజలు చేశారు.

భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

శివప్పకు కన్నీటి వీడ్కోలు

పావగడ: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన స్థానిక జేడీఎస్ సీనియర్ నాయకుడు శివప్ప నాయక అంత్యక్రియలు బుధవారం ముగిశాయి. వందలాది మంది అభిమానులు, రాజకీయ నాయకులు, మిత్రులు శివప్ప నాయక పార్థివ దేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. బళ్లారి రోడ్డులోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, ఎన్‌ఏ ఈరణ్ణ, ఆర్సీ అంజినప్ప, తిమ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ రాజేశ్, సుదేశ్ బాబు, శంకరరెడ్డి, రవి తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

వేలం పాట వాయిదా

గుడిబండ: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించాల్సిన పశువుల సంత, కూరగాయల మార్కెట్, దినసరి బస్టాండ్ వేలం పాటను వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ తెలిపారు. తదుపరి వేలంపాటను తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

ఘనంగా విగ్రహ పునఃప్రతిష్ట

హిందూపురం: స్థానిక బాలాజీనగర్‌లో వెలిసిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శివలింగ విగ్రహ పునఃప్రతిష్ట ఘనంగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి



రామచంద్రప్ప (ఫైల్)

అమరాపురం: మండల పరిధిలోని గొడనకుంటకు చెందిన జి.హెచ్. రామచంద్రప్ప (58) బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామచంద్రప్ప ఉపాధ్యాయుడిగా రాయదుర్గం తాలుకా డీ.హీరేహాళ్‌లోని కన్నడ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఇంటి నుంచి పాఠశాల వద్దకు వెళ్లగానే కుప్పకూలి పడిపోవడంతో వెంటనే అక్కడున్న వారు బళ్లారి ఆస్పత్రికి తరలించారన్నారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. రామచంద్రప్ప మృతికి ఉపాధ్యాయులు, స్నేహితులు తమ సంతాపం తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించండి

- స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి నోటీసులిచ్చిన కార్మికశాఖ

సాక్షి ఎఫెక్ట్..

హిందూపురం: 'వలస కార్మికుల వ్యథ' అన్న శీర్షిక ఈనెల 11న 'సాక్షి'లో వెలువడిన ప్రత్యేక కథనానికి కార్మికశాఖ డిప్యూటీ చీఫ్ కమిషనర్ లక్ష్మీనరసయ్య స్పందించారు. ఇందులో భాగంగానే కార్మికశాఖ అధికారులు బుధవారం స్మెల్టర్స్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించారు. వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు అక్కడి యాజమాన్యంతో చర్చలు జరిపారు. వలస కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలతో పాటు ఇతర అలవెన్స్‌లు, వసతులు కల్పించాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యానిదేనన్నారు. మూడురోజుల్లో కార్మికులకు రావాల్సిన బాకాయిలన్నీ చెల్లించి వారికి సదుపాయలు, ఇతర వసతులు కల్పించాలన్నారు. లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసినట్లు కార్మికశాఖ ఏఎల్‌ఓ రాజారెడ్డి తెలిపారు.

అన్యమత ప్రచారంపై ఫిర్యాదు

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలోని అంబేడ్కర్ సర్కిల్ సమీపంలో కర్ణాటకకు చెందిన కొందరు క్రైస్తవ మత ప్రచారం చేస్తున్నారని బీజేపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఓ వాహనంలో మైక్ ద్వారా కొందరు ప్రసంగిస్తుండగా బీజేపీ కన్వీనర్ మంజునాథ్ తదితరులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఎలా సమావేశం నిర్వహించారని నిలదీశారు. తాము అన్యమత ప్రచారం చేయడం లేదని మద్యపానం, ధుమపానం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు. ఆనంతరం పోలీసుల దృష్టికి సమస్య వెళ్లింది.

విద్యార్థిని మృతిపై విచారణ చేపట్టాలి

పెనుకొండ: 10వ తరగతి విద్యార్థిని ఈడిగ పూజిత (15) ఆత్మహత్య ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం నాయకులు హరి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఆయనతో పాటు పలువురు సీపీఎం నాయకులు పూజిత తండ్రి సురేష్‌ను కలసి ఆత్మహత్యకు కారణాలపై ఆరా తీశారు. విద్యార్థి ఆత్మహత్యపై పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
హిందూపురం డివిజన్
9912220717, 9912220723, 9912220726